ప్రజా కలం
Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com

https://prajakalam.com
RNI No.TELTEL/2010/33275

# ప్రజా కలం

PRAJA KALAM Telugu Daily తెలుగు దినపత్రిక

ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
Classifieds & Public Notice Advertising
5 Lines Rs.250 only
క్లాసిఫైడ్స్ సంప్రదించండి
9010972526

సోమవారం | 22-04- 2024 సంపుటి: 15 , సంచిక: 20, నిజామాబాద్ పేజీలు: 12, వెల: 3/- ◆ ఎడిటర్: కలకొండ రామకృష్ణ ◆

Circulated to Hyderabad,Ranagareddy,Nizamabad, Warangal, Mulugu, Shadnagar, Yadadri, Nalgonda, karimnagar, khammam, Medak, Sangareddy, Siddipet, Medchal, Jagityal,Vemulawada

## 60 వేల కోట్లతో

# మూసీ ప్రక్షాళన..

## సాగునీటి కాల్వలను పూర్తి చేస్తాం





**నాతోపాటు సీఎం అర్హత ఉన్న వ్యక్తి కోమటిరెడ్డి.. సీఎం పదవి నాకు బాధ్యత**

**సర్కార్‌ను ఎందుకు కూలగొడతారు?.. ఇచ్చిన హామీలను నెరవేర్చనందుకా??**

**కేసీఆర్ బిడ్డకు బెయిల్ రావాలంటే భువనగిరిలో బీజేపీ గెలవాలంట!**

**బీఆర్ఎస్, బీజేపీని వామపక్షాలు బొందపెట్టాలి.. భువనగిరి ప్రచారంలో రేవంత్**

**3 జిల్లాల్లో నేడు రేవంత్ పర్యటన.. నామినేషన్ కార్యక్రమాల్లో పాల్గొననున్న సీఎం**

యాదాద్రి, ఏప్రిల్ 21 (ప్రజాకలం ప్రతినిధి): "యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి సాక్షిగా చెబుతున్నా..! ఏది ఏమైనా సరే.. పంద్రాగస్టులోగా రైతులకు రూ. 2లక్షల రుణమాఫీ చేస్తా" అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉద్ఘాటించారు. వచ్చే పంట నుంచే వరికి రూ. 500 బోనస్ ఇచ్చి, ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని స్పష్టం చేశారు. ఆదివారం రాత్రి యాదాద్రి-భువనగిరి జిల్లా కేంద్రంలో భువనగిరి లోక్‌సభ స్థానం నుంచి పోటీ చేస్తున్న చామల కిరణ్ కుమార్‌రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా జరిగిన రోడ్‌షోలో, అంబేడ్కర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన సభలో రేవంత్‌రెడ్డి మాట్లాడారు. యాదగిరిగుట్టలో భక్తులకు సౌకర్యాలు కల్పిస్తానని, కుర్చీవేసుకుని.. ఇక్కడే కూర్చుని మరీ ఆ పనులు చేయిస్తానని పేర్కొన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని ఈ సందర్భంగా పొగడ్తలతో ముంచెత్తారు. తనతోపాటు.. సీఎంగా పనిచేసే అర్హత ఉన్న వ్యక్తి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. సీఎం పదవి తనకు అర్హత కాదని.. ఒక బాధ్యత అని చెప్పారు. "భూమికి మూరెడు లేనోడికి చెబుతున్నా..! కోమటిరెడ్డి బ్రదర్స్ ఫాంహౌసలో మందులో సోడా కలిపి రాజకీయాల్లోకి రాలేదు. సొంత ఆస్తులు కరగబెట్టి సేవ చేసింర్రు. మంత్రి పదవిని త్యాగం చేసి.. నల్లగొండ గడ్డపై నిరవధిక నిరహార దీక్ష చేశారు. అధిష్ఠానాన్ని ఒప్పించి తెలంగాణ రాష్ట్ర సాధనకు కోమటిరెడ్డి బ్రదర్స్ కృషిచేశారు. తెలంగాణ వచ్చాకే.. మంత్రి పదవి తీసుకుంటానని ప్రతిజ్ఞ చేశారు. బీఆర్ఎస్ వాళ్లు అడవి పందుల్లా మెక్కి బలిసింర్రు. కేసీఆర్ వామపక్షాల మద్దతు తీసుకున్నారు. కానీ, వారికి కనీస గౌరవం ఇవ్వలేదు. కుటుంబ పాలనతో రాష్ట్రాన్ని 7 లక్షల కోట్ల మేర అప్పులపాలు చేశారు" అని వ్యాఖ్యానించారు. స్థానిక నేతలు ఎప్పుడైనా తనను కలవొచ్చని పేర్కొన్నారు.

**కిరణ్‌ను గెలిపిస్తే..భువనగిరిలో ట్రిపుల్ ఇంజన్**

"అటువైపు జానారెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి.. ఇటు వైపు కోమటిరెడ్డి బ్రదర్స్.. మనకు మనమే పోటీ పడి చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని 3 లక్షల మెజారిటీతో గెలిపించాలి. భువనగిరిలో ఇప్పటికే డబుల్ ఇంజన్(కోమటిరెడ్డి బ్రదర్స్) ఉంది. కిరణ్‌ను గెలిపిస్తే ట్రిపుల్ ఇంజన్ అవుతుంది" అని రేవంత్‌రెడ్డి కోరారు.

2లో



## ఆస్పత్రిలో తల్లిని కలిసిన రాధాకిషన్‌రావు

**ఉదయం భద్రత మధ్య చంచల్‌గూడ జైలు నుంచి కరీంనగర్‌లోని ప్రైవేటు ఆస్పత్రికి**

**- ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 2:45 వరకు అక్కడే..**

**- సాయంత్రానికి మళ్లీ చంచల్‌గూడ జైలుకు తరలింపు**

2లో

**కాంగ్రెస్ మేనిఫెస్టోలో అభివృద్ధి,**

## సంక్షేమం శూన్యం



2లో

**కాంగ్రెస్ ఓటు బ్యాంకు రాజకీయాలు**

**నాణ్యమైన విద్య, పేదలకు పక్కా ఇళ్లు.. రైతు, మహిళా సంక్షేమానికి మోదీ గ్యారెంటీ: కిషన్‌రెడ్డి**

**బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి**



2లో

**నేడు కవిత బెయిల్ పిటిషన్లపై**

## విచారణ

**- ఈడీ, సీబీఐ రెండు కేసుల్లోనూ ఒకే రోజు వాదనలు**

**ఏడుపాయల అమ్మవారికి ఆనాడు**

## 100 కోట్లు తెచ్చింది కేసీఆర్

**- నేడు ఆ 100 కోట్లు రాకుండా చేసి లాక్కున్నది రేవంత్ రెడ్డి**

**- మాజీ మంత్రి,ఎమ్మెల్యే హరీష్ రావు**



మెదక్ ఏప్రిల్ 21(ప్రజాకలం ప్రతినిధి) మెదక్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో హరీష్ రావు మాట్లాడుతూ మెదక్‌ను జిల్లా చేస్తామని చెప్పిన ఇందిరాగాంధీ, మెదక్ ప్రజలను మోసం చేస్తే, ఆ కలను నెరవేర్చింది కేసీఆర్.రేవంత్ రెడ్డి చెప్పినవన్నీ అబద్ధాలే.మెదక్ రాందాస్ చౌరస్తా మీదుగా నామినేషనకు వెళ్తున్న ప్రాంతంలో అక్కడ అభివృద్ధి కనిపించలేదా అని హరీష్ రావు ప్రశ్నించారు ,నువ్వు నామినేషన్‌కు వెళ్లిన కలెక్టరేట్ కార్యాలయం కట్టింది కేసీఆర్ కాదా, నిన్ను మెదక్ సీమకు రప్పించిన ఘనత కేసీఆర్‌ది.మెదక్‌కు రైలు తెచ్చింది కేసీఆర్ అంతేకాకుండా వంద కోట్లు ఖర్చు చేసి లైన్ తెచ్చాడు.మూడు జిల్లాలు చేసి, మూడు మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేశారు.చిట్టచివరి ఆయకట్టుకు నీళ్లిచ్చాడు.ఇంత చేసినా కేసీఆర్ ఏమీ చేయలేదంటున్నావు.ఏడుపాయల అమ్మవారికి కేసీఆర్ వందకోట్లు ఇస్తే వాపసు తీసుకున్నావు. నీకు అమ్మవారి ఉసురు తగులుతుంది.అబద్ధాలు ఆడడంలో రేవంత్‌కు ఆస్కార్ అవార్డు ఇవ్వాలన్నారు.ఉరికిచ్చి కొడ్తా, పేగులు మెడలో వేసుకుంటా, బొందపెడ్తా, మానవ బాంబునవుతా అంటున్నావు.ఇవేనా సీఎం మాట్లాడాల్సిన మాటలు.?.హామీల గురించి అడిగితే హెచ్చరిస్తున్నావు కేసులు పెడుతున్నావు.డిసెంబ్ 9న రుణమాఫీ చేస్తానని వందరోజులు దాటినా నేటి వరకు కూడా చేయనందుకు చెంపలేసుకుని 60 లక్షల మంది రైతులకు క్షమాపణ చెప్పాలన్నారు. మాట తప్పడం,అబద్ధాలు ఆడడం రేవంత్ నైజం.మా అభ్యర్థి వెంకట్రామిరెడ్డిని లోకల్ కాదంటున్నావు,ఆయన ఇక్కడే స్థిరపడిన ఓటర్. కొడంగల్‌లో ఓడిపోయి మల్కాజిగిరికి పోయింది నువ్వు అని వారన్నారు.నా ఎత్తుతో రేవంత్‌కు ఏం పని?రైతుల గురించి ఆలోంచి, సమస్యలు పరిష్కరించాలి.అహంకారంతో గాల్లో తేలుతున్న కాంగ్రెస్ భూమ్మీదికి రావాలంటే వెంకట్రామిరెడ్డిని పార్లమెంటుకు వెళ్లాలన్నారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు 18 రోజులుగా ఎదురుచూస్తున్న,కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ధాన్యం కొనుగోలు చేయడం లేదు.బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తడిచి మొలకెత్తిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేసింది కేసీఆర్ ప్రభుత్వం అని వారన్నారు.కష్టాల పాలైన రైతులను పరామర్శించడానికి నీకు ఒక్క నిమిషం టైమ్ దొరకడం లేదా? అని వారు ప్రశ్నించారు.మా పార్టీ ఎమ్మెల్యేలను లాక్కునే బదులు ప్రజల కష్టాలు తీర్చు. కేసీఆర్‌ను తిడుతూ కాలక్షేపం చేయడం కాదు హామీలను నెరవేర్చు. హామీలు కోసం బాండు రాసిచ్చి బాండ్ల విలువ కూడా తీశావు.మెదక్‌లో గెలిచేది బీఆర్ఎస్ జిల్లా ఇచ్చింది , గోదావరి నీళ్లు తెచ్చింది మేము,లక్షల ఉద్యోగాలు ఇచ్చింది మేం.విజ్ఞులైన మెదక్ ఓటర్లు మమ్మల్నే ఆదరిస్తారని వారన్నారు.

## కేటీఆర్‌తో పొన్నం కుమ్మక్కు

**సిరిసిల్ల జిల్లా వీర్నపల్లిలో కొనుగోలు కేంద్రాల పరిశీలన**

**సర్కార్ నిర్లక్ష్యం వల్లే వడ్లు తడిచాయి.. కాంగ్రెస్ పార్టీని చూస్తే జాలేస్తోంది**

**సంక్షోభంలో సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ - నూలు అక్రమ కొనుగోళ్లపై తక్షణమే విచారణ చేపట్టాలి: బండి సంజయ్**

హైదరాబాద్/ సిరిసిల్ల, ఏప్రిల్ 21 (ప్రజాకలం ప్రతినిధి): అకాల వర్షాలతో కొనుగోలు కేంద్రాల్లో తడిసిపోయిన వడ్లన్నీ ప్రభుత్వమే కొనాలని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ అభ్యర్థి బండి సంజయ్ డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే వేలాది క్వింటాళ్ల వడ్లు తడిసిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పాలనలో రైతులకు అన్యాయం జరిగిందని, ఇప్పుడు కాంగ్రెస్ పాలనలో అంతకంటే ఎక్కువ మోసం జరుగుతోందని ధ్వజమెత్తారు.

తరువాయి 2వ పేజీలో...



## 60 వేల కోట్లతో

# మూసీ ప్రక్షాళన..

మొదటి పేజీ తరువాయి...

గండమల్ల, డిండి, బస్వాపూర్ రిజర్వాయర్‌లను, ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌ను పూర్తిచేస్తామని, పిలాయిపల్లి, ధర్మారెడ్డి, బూనాదిగాని కాల్వలను పునరుద్ధరించేందుకు నిధులను కేటాయిస్తామన్నారు. రూ.60 వేల కోట్లతో మూసీ ప్రక్షాళన చేపడతామని, భువనగిరిని అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. "ప్రభుత్వ విప్‌లుగా, రాజ్యసభ్య సభ్యులుగా, ఎమ్మెల్సీలుగా బడుగు బలహీనవర్గాల నేతలకు అవకాశం కల్పించాం. బీసీ జనాభా లెక్కల ప్రకారం నిధులు, నియామకాలు చేపట్టేలా తగిన చర్యలు తీసుకుంటాం. బీఆర్ఎస్ కుటుంబ న్యాయం చేయగా.. కాంగ్రెస్ సామాజిక న్యాయం చేస్తుంది. ఎలక్షన్లు, కలెక్షన్ల పేరుతో కేసీఆర్ హైదరాబాద్‌లో ఉన్న ఆంధ్రాప్రాంత వ్యాపారుల వద్ద పెద్ద ఎత్తున డబ్బులు దోచుకున్నారు. పదేళ్లపాటు తెలంగాణ తల్లి కేసీఆర్ గడీలో కన్నీళ్లు పెట్టుకుంది. ప్రజాధనంతో కట్టిన ప్రజాభవన్‌ను కేసీఆర్ గడీగా మార్చారు. గడీల పాలనను బద్దలు కొట్టి, ప్రజాపాలనను తీసుకొచ్చాం" అని వ్యాఖ్యానించారు.

**సర్కారును ఎందుకు కూలగొడతారు?**

"కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి నాలుగు నెలలైనా కాకముందే కూలగొడతామని.. లోక్‌సభ ఎన్నికల్లో ఓడించాలని కేసీఆర్ అంటున్నారు. ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నందుకు మా ప్రభుత్వాన్ని కూలగొడతారా? మమ్మల్ని ఓడిస్తారా? కేసీఆర్ సర్కారు నిరుద్యోగుల ఆశలకు గండికొడితే.. మేము ప్రజాపాలనలో మూణ్నెల్లలో 30 వేల మందికి ఉద్యోగ నియామక పత్రాలు ఇచ్చాం. ఆడబిడ్డలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం సౌకర్యం కల్పించాం. రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద రూ.10 లక్షల బీమా ఇస్తున్నాం. రూ.400 నుంచి రూ.1200 పెంచిన గ్యాస్ ధరల భారాన్ని.. 40 లక్షల పేద కుటుంబాల తరపున రూ.500 చొప్పున భరిస్తున్నాం. 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు ఇస్తున్నాం. ఇవన్నీ చేస్తున్నందుకు మా ప్రభుత్వాన్ని కూలగొడతారా?" అని రేవంత్‌రెడ్డి నిలదీశారు. మరోసారి కేసీఆర్ ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే.. ఆయన లాగులో తొండలు వేసి, కొట్టిస్తామని హెచ్చరించారు. "ఇదేమైనా ఫుల్ బాటిలా? పడిపోవడానికి?? ప్రభుత్వం పడిపోతదని ఎవరైనా మాట్లాడితే ఉరికించి కొడతాం" అని వ్యాఖ్యానించారు. నల్లగొండ జిల్లా అంటేనే ఉద్యమాల గడ్డ అని.. భువనగిరి ఖిల్లా కాంగ్రెస్ అడ్డా అని స్పష్టం చేశారు.

**మోదీ, కేడీ ఒక్కటే..**

కేంద్రంలో మోదీ.. రాష్ట్రంలో కేడీ(కేసీఆర్) ఇద్దరూ ఒకరికొకరు మద్దతు ఇచ్చుకుంటారని రేవంత్‌రెడ్డి ఆరోపించారు. పదేళ్లలో పార్లమెంట్‌లో అనేక బిల్లులకు బీఆర్ఎస్ పూర్తి సహకారం అందించిందని గుర్తుచేశారు. బీజేపీ పదేళ్ల పాలనలో ప్రజలకు చేసిందేమీలేదని, కేంద్ర సంస్థలను దుర్వినియోగం చేసిందని విమర్శించారు. "భువనగిరి నుంచి కుర్మ నేత క్యామ మల్లేశ్‌ను బీఆర్ఎస్ బరిలో దింపింది. వెనుక నుంచి బూరకు కేసీఆర్ బూర ఊదుతున్నారు. బిడ్డ(ఎమ్మెల్సీ కవిత)కు బెయిల్ రావాలంటే భువనగిరిలో బీజేపీ గెలవాలంట!" అని రేవంత్‌రెడ్డి ఎద్దేవా చేశారు. రాష్ట్ర అవతరణను అవమానించిన బీజేపీకి తెలంగాణలో ఓటు అడిగే నైతికతను లేదన్నారు. ఇండియా కూటమి గెలుపుతో రాహుల్ గాంధీ ప్రధాని అవుతారని తెలిపారు.

**బీఆర్ఎస్, బీజేపీని బొందపెట్టాలి**
**కమ్యూనిస్టులకు రేవంత్ పిలుపు**

బీఆర్ఎస్, బీజేపీలను బొందపెట్టడానికి కమ్యూనిస్టులు కలిసి రావాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. మతం, దేవుడి పేరుతో.. కేంద్ర దర్యాప్తు సంస్థలతో బీజేపీ రాజకీయాలు చేస్తోందని మండిపడ్డారు. కాంగ్రెస్ మాత్రం ప్రజాస్వామ్యం, రాజ్యాంగ రక్షణే లక్ష్యంగా పనిచేస్తోందని వివరించారు. ఇప్పటికే సీపీఐ తమతో కలిసి పనిచేస్తోందని.. మరో వామపక్ష పార్టీ కూడా తమ నిర్ణయంపై పునరాలోచన చేసుకోవాలని కోరారు.

**3 జిల్లాల్లో నేడు రేవంత్ పర్యటన**
**నామినేషన్ కార్యక్రమాల్లో పాల్గొననున్న సీఎం**

ఆదిలాబాద్/నిజామాబాద్ అర్బన్/మేడ్చల్ : లోక్‌సభ ఎన్నికల్లో భాగంగా సీఎం రేవంత్‌రెడ్డి ఆదిలాబాద్, నిజామాబాద్, మేడ్చల్ జిల్లాల్లో పర్యటించనున్నారు. సోమవారం ఉదయం 11 గంటలకు ఆదిలాబాద్ చేరుకోనున్న సీఎం.. పార్టీ అభ్యర్థి ఆత్రం సుగుణ నామినేషన్ దాఖలు కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభకు హాజరవుతారు.

అక్కడి నుంచి 12.30 గంటలకు నిజామాబాద్‌కు బయలుదేరి వెళ్తారు. నిజామాబాద్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న జీవన్‌రెడ్డి నామినేషన్ కార్యక్రమానికి హాజరవుతారు. అనంతరం పాత కలెక్టరేట్ మైదానంలో ఏర్పాటు చేయనున్న బహిరంగ సభలో పాల్గొననున్నారు. అలాగే, మేడ్చల్–మల్కాజిగిరి జిల్లాలోని అంతాయపల్లిలో నిర్వహించనున్న బహిరంగ సభకూ సీఎం హాజరుకానున్నారు. మల్కాజిగిరి అభ్యర్థి సునీతామహేందర్‌రెడ్డి నామినేషన్ కార్యక్రమంలోనూ పాల్గొంటారు. ఈ మేరకు మూడు జిల్లాల్లోనూ కాంగ్రెస్ నాయకులు ఏర్పాట్లు చేస్తున్నారు. కాగా, నిజామాబాద్ సభ ఏర్పాట్లను షబ్బీర్ అలీ, కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి జీవన్‌రెడ్డి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి తదితరులు పరిశీలించారు.

## నేడు కవిత బెయిల్ పిటిషన్లపై

# విచారణ



### - ఈడీ, సీబీఐ రెండు కేసుల్లోనూ ఒకే రోజు వాదనలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 21 : ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో అరెస్టయి తిహాడ్ జైలులో ఉన్న ఎమ్మెల్సీ కవిత బెయిల్ పిటిషన్లపై రౌస్ అవెన్యూ కోర్టులో సోమవారం విచారణ జరగనుంది. ఈ కేసులో మార్చి 15న కవితను హైదరాబాద్‌లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అరెస్టు చేసి 16న ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టులో హాజరు పరిచిన విషయం తెలిసిందే. కోర్టు అనుమతితో రెండు విడతలుగా 10 రోజులు ఈడీ కస్టడీలోకి తీసుకుని కవితను విచారించింది. ఆ తర్వాత కవితకు 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీ విధించడంలో మార్చి 26న తిహాడ్ జైలుకు తరలించారు. ఇంతలోనే సీబీఐ రంగంలోకి దిగి కవిత తిహాడ్ జైలులో ఉండగానే ఈ నెల 11న అరెస్టు చేసింది. ఈడీ కేసులో తన కుమారుడికి పరీక్షలున్నాయని, మధ్యంతర బెయిల్ ఇవ్వాలని కవిత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. అయితే.. కవిత సమాజాన్ని ప్రభావితం చేయగలిగే వ్యక్తని, ఆమెకు బెయిల్ ఇస్తే సాక్ష్యులను ప్రభావితం చేసే అవకాశం ఉందని కోర్టులో ఈడీ వాదనలు వినిపించింది. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయమూర్తి.. కవిత మధ్యంతర బెయిల్ పిటిషన్‌ను కొట్టివేస్తూ తీర్పు ఇచ్చారు. ఈ నేపథ్యంలో ఈడీ కేసులో బెయిల్ కోసం మార్చి 26న, సీబీఐ కేసులో బెయిల్ ఇవ్వాలని కోరుతూ ఈ నెల 15న న్యాయస్థానంలో పిటిషన్లు దాఖలు చేశారు. తనకు ఆరోగ్య సమస్యలున్నాయని.. జైల్లో ఉంటే అవి మరింత పెరిగి ఇబ్బందిగా మారుతుందని, తనకు బెయిల్ మంజూరు చేయాలని పిటిషన్లలో కవిత విజ్ఞప్తి చేశారు. ఈ రెండు బెయిల్ పిటిషన్లపై సోమవారమే విచారణ జరగనుంది.

**రేపటితో ముగియనున్న కవిత కస్టడీ..**

జైల్లో ఉన్న కవిత జ్యుడీషియల్ కస్టడీ మంగళవారంతో ముగియనుంది. ఈ నేపథ్యంలో కవితను ఈనెల 23న ఉదయం రౌస్ అవెన్యూ కోర్టు ముందు హాజరు పరచనున్నారు. తొలుత ఈడీ కేసులో ఆమె జ్యుడీషియల్ కస్టడీ ఈనెల 23వరకు విధించగా.. ఈ నెల 11న జైల్లోనే కవితను సీబీఐ అరెస్టు చేసిన విషయం తెలిసిందే. అనంతరం కోర్టు మూడు రోజుల సీబీఐ కస్టడీకి అప్పగించింది. దీంతో ఈ నెల 15న కవితను మరోసారి కోర్టులో సీబీఐ ప్రవేశపెట్టింది. సీబీఐ కేసులోనూ కవిత జ్యుడీషియల్ కస్టడీని ఈ నెల 23 వరకు విధిస్తూ ట్రయల్ కోర్టు తీర్పు చెప్పింది. సీబీఐ, ఈడీల రెండు కేసుల్లో కవిత జ్యుడీషియల్ కస్టడీ ముగియనుంది. కవిత బెయిల్ పిటిషన్లను రౌస్ అవెన్యూ కోర్టు తిరస్కరిస్తే.. 23న ఆమె జ్యుడీషియల్ కస్టడీని మరో 14 రోజులు పొడిగించే అవకా శం ఉంది. బెయిల్‌ను ట్రయల్ కోర్టు తిరస్కరిస్తే కవిత పై కోర్టులను ఆశ్రయించే అవకాశం ఉంది.

# కేటీఆర్‌తో పొన్నం కుమ్మక్కు

మొదటి పేజీ తరువాయి...

పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.10వేల పరిహారం ఇస్తామన్న కేసీఆర్, కేటీఆర్ మాటలు గాలికి ఎగిరిపోయాయని మండిపడ్డారు. కాంగ్రెస్ నేతలు కూడా కేసీఆర్ స్కూల్లోనే ట్రైనింగ్ తీసుకుని వచ్చినట్టున్నారని, దొంగ హామీలతో ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. కరీంనగర్ లోక్‌సభ నియోజకవర్గంలోని పలు మండలాల్లో ఆదివారం బండి సంజయ్ ప్రచారం నిర్వహించారు. సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా సంజయ్ మాట్లాడుతూ జూన్ 4నాటికి ఎన్నికల కోడ్ ముగుస్తుందని, ఆ మరుసటి రోజే రూ.2లక్షల రుణమాఫీ చేస్తామని ఎందుకు చెప్పడం లేదు? అని కాంగ్రెసను నిలదీశారు. ఎంపీ ఎన్నికల తర్వాత స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించి ఓట్లు దండుకుని, రుణమాఫీ హామీని ఎగ్గొట్టాలన్నది ఆ పార్టీ ఎత్తుగడ అని ఆరోపించారు. మద్దతు ధరపై రూ.500 బోనస్ ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని, కానీ.. రాష్ట్రంలో ప్రస్తుతం మద్దతు ధర కన్నా రూ.500తక్కువకు రైతులు ధాన్యం అమ్ముకుంటున్నారని చెప్పారు.

**బీఆర్ఎస్, కాంగ్రెస్ కలిసి కుట్ర**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చే ఉద్దేశం గానీ, అవసరం గానీ బీజేపీకి లేదని బండి సంజయ్ స్పష్టం చేశారు. ప్రభుత్వాలను కూల్చడం కాంగ్రెస్ నాయకులకు వెన్నతో పెట్టిన విద్య అని వ్యాఖ్యానించారు. పాపం.. కాంగ్రెసను చూస్తే జాలేస్తోందని, లోక్‌సభ ఎన్నికల్లో ఆ పార్టీకి పోటీ చేసే అభ్యర్థులే దొరకట్లేదని ఎద్దేవా చేశారు. "రాముడిపై భక్తి ఉండాలి. కానీ.. రాముడి పేరు వింటేనే బీఆర్ఎస్, కాంగ్రెసోళ్లు భయపడిపోతున్నారు. అయోధ్య అక్షింతలను రేషన్ బియ్యం అనేటోళ్లను ఏమనాలె? బీఆర్ఎస్ గుడిని మింగే రకమయితే, కాంగ్రెస్ గుడిలోని లింగాన్ని కూడా మింగే రకం" అని నిప్పులు చెరిగారు. తనను ఓడించేందుకు బీఆర్ఎస్, కాంగ్రెస్ కలిసి కుమ్మక్కు కుట్రలకు తెరదీశాయన్నారు.

**కేటీఆర్, మంత్రి పొన్నం కుమ్మక్కు**

మాజీ మంత్రి కేటీఆర్, మంత్రి పొన్నం ప్రభాకర్ కుమ్మక్కై సిరిసిల్ల వస్త్ర పరిశ్రమను సంక్షోభంలోకి నెట్టారని సంజయ్ ఆరోపించారు. యారన్ కొనుగోళ్లలో రూ.కోట్ల మేర దోపిడీ జరుగుతుంటే, నేతన్నలు నష్టపోతుంటే.. ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదు? అని నిలదీశారు. వస్త్ర పరిశ్రమ సంక్షోభానికి బాధ్యత వహించాల్సింది బీఆరెస్సేనని అన్నారు. కేటీఆర్ మంత్రిగా ఉన్నప్పుడు కొన్ని కంపెనీల వద్ద నుంచే నూలు కొనుగోలు చేయాలని షరతు పెట్టారని, ఆ కారణంగానే నేతన్నలు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేటీఆర్‌తో కుమ్మక్కు కాలేదని నిరూపించుకోవాలన్నా... చేనేత కార్మికుల సంక్షేమంపై ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా.. ఈ అంశాలపై విచారణ చేపట్టాలని మంత్రి పొన్నం ప్రభాకర్‌కు సవాల్ విసిరారు. చేనేత కార్మికులకు ఏడాదిపాటు ఉపాధికి ఇబ్బంది లేకుండా ఆర్డర్లు ఇవ్వాలని, పాత విద్యుత్ బకాయిలు మాఫీ చేయాలని, రూ.370కోట్లతో ప్రవేశపెట్టిన వర్కర్ టు ఓనర్ పథకాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు.



# ఆస్పత్రిలో తల్లిని కలిసిన రాధాకిషన్‌రావు

**ఉదయం భద్రత మధ్య చంచల్‌గూడ జైలు నుంచి కరీంనగర్‌లోని ప్రైవేటు ఆస్పత్రికి**
**- ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 2:45 వరకు అక్కడే..**
**- సాయంత్రానికి మళ్లీ చంచల్‌గూడ జైలుకు తరలింపు**

కరీంనగర్ : ఫోన్‌ట్యాపింగ్ కేసులో నిందితుడిగా జ్యుడిషియల్ రిమాండ్‌లో ఉన్న మాజీ డీసీపీ (ఎస్ఐబీ), పొట్లపల్లి రాధాకిషన్‌రావు ఆదివారం కరీంనగర్‌లోని ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న తల్లి సరోజనాదేవి(95)ని పరామర్శించారు. తన తల్లి అనారోగ్యంతో బాధపడుతోందని, ఆమెను చూసేందుకు అనుమతివ్వాలంటూ నాంపల్లి కోర్టులో రాధాకిషన్‌రావు పిటిషన్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. ఈ మేరకు ఆదివారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు తల్లి వద్ద గడిపేందుకు షరతులతో కూడిన మధ్యంతర బెయిల్‌ను కోర్టు మంజూరు చేసింది. ఈ మేరకు ఆయన్ను చంచల్‌గూడ జైలు నుంచి ఎస్కార్ట్, పైలట్ వాహనాల సెక్యూరిటీ మధ్య కరీంనగర్‌కు తరలించారు. అంతకుముందే కరీంనగర్‌లోని ఆస్పత్రి వద్ద పోలీసులు బారికేడ్లు పెట్టారు. రాధాకిషన్‌రావును మీడియా, ఇతరులతో మాట్లాడకుండా, ఎవరినీ కలవకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఆస్పత్రిలో తల్లితోపాటు ఆమెకు సహాయకులుగా ఉన్న బంధువులతో మాట్లాడేందుకు మాత్రమే రాధాకిషన్‌రావుకు కోర్టు అనుమతించినట్లు సమాచారం. ఉదయం 11 గంటలకు ఆస్పత్రికి చేరుకున్న రాధాకిషన్‌రావు మధ్యాహ్నం 2:45 వరకు తల్లి సరోజనాదేవి వద్ద ఉన్నారు. మధ్యంతర బెయిల్ గడువు ముగిశాక ఎస్కార్ట్ పోలీసులు రాధాకిషన్‌రావును కరీంనగర్ నుంచి తిరిగి హైదరాబాద్‌లోని చంచల్‌గూడ జైలుకు తరలించారు.

## యూపీఎస్సీ పోటీ పరీక్షల్లో 938 వ ర్యాంకు సాధించిన

# సాయి అలేఖ్య కు ఘన సన్మానం

**బోనకల్లు మండలం గోవిందపురంలో ముఖ్యఅతిథిగా డిఐజి చౌటూరి వెంకటేశ్వరరావు**
**ఘనంగా స్వాగతం పలికిన గోవిందపురం గ్రామస్తులు**



మధిర ఏప్రిల్ 21( ప్రజా కలం ప్రతినిధి) : 2023 యూపీఎస్సీ పోటీ పరీక్షల్లో 938వ ర్యాంకు సాధించిన సందర్భంగా రావూరి ప్రకాష్ రావు కుమార్తె కు గోవిందపురం ఎల్ గ్రామంలో ఆదివారం ముఖ్యఅతిథిగా పాల్గొన్న డిఐజి చౌటూరి వెంకటేశ్వరరావు సాయి అలేఖ్యకు ఘనంగా పూలమాలలు వేసి అభినందించారు మహిళలు హారతులతో స్వాగతం తెలిపారు ఒడ్డు మీద నుంచి గ్రామ ప్రజల సమక్షంలో పెద్ద ఎత్తున కులాల మతాల పార్టీలకు అతీతంగా డప్పు వాయిద్యాలతో జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాల ఏర్పాటుచేసిన సన్మాన సభ కార్యక్రమం వరకు ఘనంగా ర్యాలీ నిర్వహించారు సన్మాన సభలో పాల్గొన్న ముఖ్య అతిథి చౌటూరి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ. సాయి అలేఖ్య వారు కుటుంబం నిరుపేద కుటుంబమైన రావూరి వెంకటరామయ్య కుమారులు వారి నాన్న స్ఫూర్తితో మంచి స్థాయిలో ఉన్నారని వారి తాత రావూరి వెంకటరామయ్య ను స్ఫూర్తి తీసుకొని చదవాలి ఎదగాలి అనే స్ఫూర్తితో సాయి అలేఖ్య గోవిందపురం ఎల్ గ్రామానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకొచ్చారని వారి అమ్మానాన్న పెదనాన్న బాబాయ్ వారి కుటుంబ సభ్యుల సహకారంతో అలేఖ్య ఈ స్థాయికి ఎదిగిందని సాయి అలేఖ్యను స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరూ మంచిగా కష్టపడి చదవాలని సాయి అలేఖ్య ఎన్నో ఉన్నత పదవులు పొందాలని కోరారు. అనంతరం సాయి అలేఖ్యను శాలువలు కప్పి ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా దామస్వరూప మాట్లాడుతూ. సాయి అలేఖ్య మా స్టూడెంట్ గా ఉన్నప్పుడు అలేఖ్యను మంచిగా చదవాలని ప్రోత్సహించే వారిని అలేఖ్య నువ్వు ఐపీఎస్ లేదా ఐఏఎస్ కావాలని మంచి ర్యాంకు రావాలని సలహా సూచనలు ఇచ్చేవారని నేను ఆనాడు అన్న మాటలు అలేఖ్య తన గోల్ నెరవేర్చిందని తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మాజీ ఉపసర్పంచ్ కారంగుల చంద్రయ్య మాజీ సొసైటీ సీఈవో ఏడునూతుల లక్ష్మణరావు ఎంపీటీసీ జొన్నలగడ్డ సునీత మాజీ సర్పంచ్ ఉమ్మనీని బాబు కళ్యాణపు నాగేశ్వరరావు మాజీ గ్రామ సర్పంచ్ పెద్దలు మాదినేని నారాయణ లక్ష్మీపురం సొసైటీ చైర్మన్ మాదినేని వీరభద్రరావు ఇలూ రాష్ట్ర నాయకులు ఏడునూతల శ్రీనివాసరావు ఉమ్మనేని కోటయ్య రావూరి వారి కుటుంబ సభ్యులు రావూరి రాజు రావూరి ప్రకాష్ రావూరి అశోక్ గోవిందపురం పోలీస్ సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొని అభినందించారు

# కాంగ్రెస్ మేనిఫెస్టోలో అభివృద్ధి, సంక్షేమం శూన్యం

**కాంగ్రెస్ ఓటు బ్యాంకు రాజకీయాలు : బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి**
**నాణ్యమైన విద్య, పేదలకు పక్కా ఇళ్లు.. రైతు, మహిళా సంక్షేమానికి మోదీ గ్యారంటీ**

హైదరాబాద్, ఏప్రిల్ 21 (ప్రజాకలం ప్రతినిధి): ప్రధాని మోదీ ప్రభుత్వం 2047 నాటికి 'వికసిత్ భారత్' లక్ష్యంగా పనిచేస్తోందని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి తెలిపారు. తొమ్మిదిన్నరేళ్లలో మోదీ సర్కారు చేపట్టిన పథకాల ఫలాలు దేశ ప్రజలకు అందుతున్నాయని.. వచ్చే ఐదేళ్లలో మరింత అభివృద్ధి, సంక్షేమం సాధించే దిశగా కార్యక్రమాలు ఉంటాయని వెల్లడించారు. పార్టీ మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత వంద రోజుల కార్యాచరణకు సంబంధించిన ఎజెండాను జూన్ రెండో వారంలో వెల్లడిస్తామని చెప్పారు. ఆదివారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో పార్టీ మ్యానిఫెస్టో తెలుగు ప్రతిని కిషన్‌రెడ్డి, ఎంపీ లక్ష్మణ్ విడుదల చేశారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడారు. నాణ్యమైన విద్య, పేదలందరికీ ఇళ్లు మోదీ గ్యారెంటీ అని చెప్పారు. సేవ, సుపరిపాలన.. యువత, మహిళలు, రైతులు, పేదల సంక్షేమం.. సుస్థిర అభివృద్ధి ఎజెండాగా మోదీ గ్యారెంటీ పేరుతో బీజేపీ సంకల్ప పత్రాన్ని రూపొందించామని పేర్కొన్నారు. భారతదేశాన్ని ప్రపంచ మిల్లెట్ హబ్‌గా మారుస్తామని వెల్లడించారు. మూడు కోట్ల మంది గ్రామీణ మహిళలను లక్షాధికారులను చేస్తామని చెప్పారు. కీలక రంగాలకు నైపుణ్య శిక్షణను అందించడం ద్వారా స్వయం సహాయక బృందాల బలోపేతం చేస్తామని తెలిపారు. ప్రస్తుతం మనం ప్రపంచంలో ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్నామని.. భవిష్యత్తులో మూడో ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతామని పేర్కొన్నారు. దేశంలోని అన్ని వర్గాల భాగస్వామ్యంతో భారత్‌ను మళ్లీ విశ్వగురువును చేయడమే మోదీ గ్యారెంటీ అని వివరించారు. 3 దశాబ్దాల తర్వాత దేశానికి సుస్థిరమైన ప్రభుత్వాన్ని అందించామని తెలిపారు. ఉగ్రవాద దాడులు తగ్గిపోయాయని, నక్సలైట్ల భరతం పడుతున్నామని చెప్పారు. అవినీతిపరులు జైళ్లకు పోయారని.. అవినీతిపై ఉక్కుపాదం మోపుతున్నామని తెలిపారు. కాంగ్రెస్ గత 70 ఏళ్లలో దేశ వ్యాప్తంగా చేసిన అన్యాయాలు, అక్రమాలు, అవినీతి, బంధుప్రీతిని తాము సరిదిద్దుతున్నామని చెప్పారు. కాంగ్రెస్ మ్యానిఫెస్టో.. ముస్లిం లీగ్ మ్యానిఫెస్టోలా ఉందన్నారు. కులం, మతం, వర్గాలవారీగా రెచ్చగొట్టి ఓట్లు పొందేలా ఆ మ్యానిఫెస్టో తీసుకొచ్చారని మండిపడ్డారు.



**కాంగ్రెసవి ఓటు బ్యాంకు రాజకీయాలు**

కాంగ్రెసవి ఓటు బ్యాంకు రాజకీయాలని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ విమర్శించారు. కులం, మతం, ప్రాంతం పేరుతో ప్రజలను రెచ్చగొట్టి రాజకీయ లబ్ధి పొందేందుకు.. ఓటు బ్యాంకు రాజకీయాలకు ముడిపెట్టిన పత్రమే రాహుల్ గాంధీ 'అన్యాయ'పత్రం అని పేర్కొన్నారు. వికసిత్ భారత్ కోసం బీజేపీ పాటుపడుతుంటే.. విభజన భారత్ కోసం కాంగ్రెస్ కుట్రలు పన్నుతోందని విమర్శించారు. కాంగ్రెస్ న్యాయపత్రం బ్రిటిషర్లు అనుసరించిన విభజించు–పాలించు మాదిరిగా ఉందని విమర్శించారు. తెలంగాణలో 100 రోజుల్లో 6 గ్యారెంటీలు అమలు చేస్తామని ప్రజలను మోసం చేశారని.. ఇప్పుడు రాహుల్ గాంధీని ప్రధానిని చేస్తేనే హామీల అమలంటూ మరోసారి మభ్యపెడుతున్నారని మండిపడ్డారు. వికసిత్ భారత్ లక్ష్యంగా మోదీ సంకల్ప పత్రాన్ని ప్రవేశపెట్టారని లక్ష్మణ్ తెలిపారు. కాగా, కేంద్ర హెూం మంత్రి అమిత్ షా ఈ నెల 25న బాన్సువాడ వస్తున్నారని బీజేపీ వర్గాలు తెలిపాయి.

## సీతారామచంద్ర దేవాలయ నిర్మాణానికి శంకుస్థాపన

రుద్రంగి, ఏప్రిల్ 21, (ప్రజాకలం ప్రతినిధి)

రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రంలో నిర్మాణ కమిటి మరియు గ్రామ ప్రజల ఆద్వర్యంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ సీతారామచంద్ర



దేవాలయ నిర్మాణానికి ఆదివారం శంకుస్థాపన చేసారు. వేదపండితులచే ఆలయ ప్రాంగణంలో విశిష్ట పూజాకార్యక్రమాలు చేశారు. ఈ సందర్భముగా ఆలయ నిర్మాణ కమిటి మాట్లాడుతూ.. ఆలయ నిర్మాణానికి వ్యాపారస్థులు, ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసి గట్ల మీనయ్య, శ్రీ లక్ష్మీనరసిహస్వామి ఆలయ చెర్మెన్ కొమిరె శంకర్ మరియు గడ్డం శ్రీనివాస్, పల్లి గంగాదర్, హనుమాన్ భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.

## సీనియర్ సిటీజేన్స్ ఆధ్వర్యంలో ఓటింగ్ అవగాహన .

మెట్ పల్లి, (కోరుట్ల)ఏప్రిల్ 21 (ప్రజాకలం ప్రతినిధి):జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా సూచనల మేరకు కోరుట్ల డివిజన్ కేంద్రంలోని తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ కార్యాలయం కౌన్సెలింగ్ కేంద్రంలో సీనియర్ సిటీజేన్లకు,పెన్షనర్లకు ఆదివారం ఓటింగ్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీనియర్ సిటీజేన్స్ రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ ముఖ్యంగా 85 ఏళ్ళు నిండిన వయోధికులకు ,40 శాతం పై బడిన అంగవైకల్యం ఉన్న వారికి ఇంటి నుంచే ఓటింగ్ సౌకర్యం ఉందని, ఫారం



12 డి ద్వారా దరఖాస్తు చేసుకొని 100 శాతం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు..గత అసెంబ్లీ ఎన్నికల్లో జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష ఇంటి నుంచే ఓటు కార్యక్రమంను తగు సౌకర్యాలు కల్పించి, పకడ్బందీగా అమలు చేసిన విషయాన్ని వివరించారు. 100 శాతం ఓటింగ్ చేయాలని ఎలాంటి ప్రలోభాలు లేకుండా భయం లేకుండా భేద భావం లేకుండా ఓటు వేయాలని, ఓటు అనేది ఓటర్ వజ్రాయుధమని,ఓటు విలువను గుర్తించుకొని ప్రతి ఒక్కరు ఓటు వేసేట్లు తమ ప్రాంతాల్లో అవగాహన కల్పించాలని సీనియర్ సిటీజేన్స్,పెన్షనర్ల డివిజన్ల,మండల,గ్రామాల ప్రతినిధులకు సూచనలు చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఓటింగ్ శాతం పెంచడానికి కృషి చేసిన సీనియర్ సిటీజేన్లను,పెన్షనర్లను హరి ఆశోక్ కుమార్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటీజేన్స్ కోరుట్ల డివిజన్ అధ్యక్షుడు పబ్బా శివానందం,కార్యదర్శి గంటేడి రాజ్ మోహన్, ఉపాధ్యక్షుడు ఎం.డి. సైఫోద్దిన్ ,కోశాధికారి నల్ల లక్ష్మీ నారాయణ,రాజయ్య,లక్ష్మీకాంతం,అల్లూరి బాపురెడ్డి,గంగారాం శనిగారపు చిన్నమల్కయ్య,,గోపం శ్రీరాములు, కోరుట్ల,కథలాపూర్,మేడి పల్లి మండలాల సీనియర్ సిటీజేన్స్,పెన్షనర్ల ప్రతినిధులు పాల్గొన్నారు..

## ఘనంగా ఆలయ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం

రుద్రంగి, ఏప్రిల్ 21, (ప్రజాకలం ప్రతినిధి)

రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం మల్కపేట గ్రామంలో వేములవాడ నియోజకవర్గ ఇంచార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు తన స్వంత నిధులు దాదాపు రూ. 9 కోట్లతో నూతనంగా నిర్మించిన శ్రీ సీతారామచంద్ర ఆలయం



ను ఆదివారం ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాన్ని శ్రీశ్రీశ్రీ త్రిదండి చినజీయర్ స్వామి నిర్వహించారు. వేదపండితులచే ఉదయం నుండి విశిష్ట పూజ కార్యక్రమాలు చేసారు. తన స్వంత గ్రామంలో భారీ బడ్జెట్ తో శ్రీ సీతారామచంద్ర దేవాలయం నిర్మించడం చాలా సంతోషకరంగా ఉందని చల్మెడ లక్ష్మీనరసింహారావు అన్నారు. ఆయన కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసారు. ఈ కార్యక్రమానికి రుద్రంగి మండల ఎంపిపి గంగం స్వరూప మహేష్, సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం బీఆర్ఎస్ పార్టీ నాయకులు మంచే రాజేశం, దయ్యాల కమలాకర్, చెప్యాల గణేష్, ఉప్పులూటి గణేష్, సింగారపు గంగారెడ్డి, గెంటే ప్రశాంత్ తదితరులు తరలివెళ్ళారు.

## డాక్టర్ చిట్నేని రఘును పరామర్శించిన మెట్ పల్లి మర్కజి ఇంతే జామీ కమిటీ మిల్లత్ -ఏ- ఇస్లామియా కమిటీ అధ్యక్షుడు ఖుతుబోద్దిన్ పాషా

మెట్ పల్లి, ఏప్రిల్ 21 (ప్రజాకలం ప్రతినిధి) :నిత్య సాయి ఆసుపత్రి వైద్యులు డాక్టర్ రఘు తండ్రి చిట్నేని కిషన్ రావు ఇటీవల స్వర్గస్తులయ్యారు



ఇందులో భాగంగా ఆదివారం మెట్ పల్లి మర్కజి ఇంతే జామీ కమిటీ మిల్లత్ -ఏ- ఇస్లామియా కమిటీ అధ్యక్షుడు ఖుతుబోద్దిన్ పాషా, ఉపాధ్యక్షులు మిర్జా ఫరూక్ అలీ బేగ్ లు డాక్టర్ రఘు ను పరామర్శించి ఓదార్చారు. వారి వెంట ముస్లీమ్ నాయకులున్నారు

## గంజాయితో పట్టుబడిన నలుగురు యువకుల అరెస్ట్..



హనుమకొండ
ఏపిల్ 21 ప్రజా కలం ప్రతినిధి

గంజాయి సేవిస్తున్న నలుగురు యువకులను హనుమకొండ పోలీసులు అరెస్ట్ చేశారు.

వీరి నుండి పోలీసులు సుమారు ముప్పై వేల రూపాయల విలువగల రెండు కిలోల గంజాయితో పాటు రెండు ద్విచక్ర వాహనాలు, నాలుగు సెల్ ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ అరెస్ట్ కు సంబందించి హనుమకొండ ఏసీపీ దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ పద్మాక్షి కాలనీ స్మశాన పరిసర ప్రాంతంలో కొద్ది మంది యువకులు ప్రభుత్వ నిషేధిత గంజాయిని సేవిస్తున్నట్లుగా హనుమకొండ పోలీసులకు సమాచారం రావడంతో ఎస్. ఐ శ్రీనివాస్ తన సిబ్బందితో వెళ్ళి గంజాయి సేవిస్తున్న యువకులను అదుపులోని తీసుకోని పరిసరాలను తనిఖీ చేయగా రెండు కిలోల గంజాయి లభ్యమైందన్నారు .పట్టుబడిన యువకులను పోలీసులు విచారణ చేయగా

1) జంగం వంశీకృష్ణ వయస్సు:23, పెంచికలపేట, మండలం: ఆత్మకూర్, జిల్లా: వరంగల్, ప్రస్తుతం నివాసం వరంగల్ శివనగర్.
2) ఆరూరి వంశీ,వయస్సు. 22, వంగాలపల్లి గ్రామం, ఛిల్పూర్ మండలం, జనగామ జిల్లా.
3) ఐత శివ, వయస్సు 20, ఆనందనగర్ కాలనీ, పద్మాక్షి కాలనీ,హన్మకొండ.
4) బుగ్గ నవీన్ S/oరాజేందర్, వయస్సు23, రమేష్ నగర్, గోదావరిఖని, పెద్దపల్లి జిల్లా చెందిన వారిగా గుర్తించడం జరిగిన. పట్టుబడిన యువకులపై నమోదు చేసి కోర్టు ముందు హాజర్ పరచ్చుడం జరిగిందని ఏసీపీ తెలియజేశారు.

గంజాయిని పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన హనుమకొండ ఇన్స్ స్పెక్టర్ సతీష్, ఎస్. ఐలు శ్రీనివాస్, పరుశు రాములు, హెడ్ కానిస్టేబుళ్ళు రవీందర్ రెడ్డి, అశోక్, కానిస్టేబుల్ కిరణ్ లను ఏసీపీ అభినందించారు.

### డి.జే నిర్వాహకుడిపై కేసు నమోదు

నిన్నటి రోజు రాత్రి 12.30 గంటల సమయంలో పోచమ్మ కుంట లోని ఫైన్ పంక్షన్ హాల్ వద్ద పెళ్లి ఊరేగింపులో డీజే వాహనాన్ని నడుపుతున్న తాడికొండ సాయి R/o నందనం, వరంగల్ అనే వ్యక్తి రోడ్డుమీద డీజే సౌండ్ అధికంగా పెట్టి ప్రజలకు ఇబ్బందులకు గురి చేస్తున్నారని డయల్ 100 కాల్స్ రాగా ఇట్టి డీజే వాహనాన్ని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసమన్నారు.

ఈవిషయం హన్మకొండ ఇన్స్పెక్టర్ డీజే నడువుతున్న యాజమనులకు డీజే నడుపుటకు పోలీస్ వారి అనుమతి తప్పనిసరని రాత్రి 10 గంటల తరువాత డీజే నడిపినచో సీజ్ చేసి కేసులు నమోదు చేయబడుతుందన్నారు.



## ఘనంగా విజ్ఞాన భారతి 36వ వార్షికోత్సవం.

ఏప్రిల్ 21, ప్రజాకలం ప్రతినిధి. (వరంగల్/పర్వతగిరి)

పర్వతగిరి మండలంలోని చింత నెక్కొండ గ్రామంలో విజ్ఞాన భారతి విద్యాలయం 36వ వార్షికోత్సవాన్ని శనివారం సాయంత్రం ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో విద్యార్థుల నృత్యాలు, కళా ప్రదర్శనలు, ఇంద్రజాలం, మిమిక్రీ ప్రేక్షకులను ఎంతగానో అలరించాయి. పాఠశాల కరస్పాండెంట్ అక్కినపెల్లి సతీష్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మొదట జ్యోతిని వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వక్తలు ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల పూర్వ విద్యార్థి తొర్రూర్ పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ పిల్లల రాజు ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు బాల్యం నుండే ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని దాని సాధనకై నిరంతరం ప్రయత్నించాలన్నారు. గ్రామీణ పాఠశాలలు తక్కువ ఫీజులతో అత్యుత్తమ విద్యను అందిస్తున్నాయని కొనియాడారు. గౌరవ అతిథిగా పాఠశాల పూర్వ విద్యార్థి మహబూబాబాద్ మెడికల్ కాలేజ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ గటిక రంజిత్ కుమార్ మాట్లాడుతూ ప్రాథమిక విద్యను స్థానిక పాఠశాలల్లోనే చదివించడం వలన పిల్లలపై ఒత్తిడి ఉండదన్నారు. పాఠశాల వ్యవస్థాపకులు కుడికాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 20 ఏళ్లు మిగిలిన జీవితమంతా ఆనందంగా జీవించోచ్చు అన్నారు. పాఠశాల కరస్పాండెంట్ అక్కినపెల్లి సతీష్ కుమార్ మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులకు అన్ని సౌకర్యాలతో, తక్కువ ఫీజులతో గుణాత్మక విద్యను అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు కాట్రోజు మౌనిక రాజు, ముద్రబోయిన సుభాషిని వాసు, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కుడికాల శ్రీధర్, కాంగ్రెస్ నాయకులు ఓరుగంటి శ్రీనివాస్, పల్లెపాటి శాంతిరథన్ రావు, చెవులపెల్లి చలపతిరావు, పల్లెపాటి గురువారావు, మాజీ ఉపసర్పంచ్ ధర్నోజు దేవేందర్, పిఆర్టియు మండల ప్రెసిడెంట్ భూక్యరాములు, పూర్వ విద్యార్థులు అప్పని విజయ్, పంజ శ్రీనివాస్, ముద్రబోయిన ప్రశాంత్, విద్యార్థినీ, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు.

### -కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు.



ఏప్రిల్ 21, ప్రజాకలం ప్రతినిది.(వరంగల్/పర్వతగిరి)

పర్వతగిరి మండల పరిధిలోని నారాయణపురం గ్రామ మాజీ సర్పంచ్, బిఆర్ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఎర్రబెల్లి వెంకటేశ్వర రావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు బొమ్మెర యకాంతం, జమాల్ పురం గ్రామానికి చెందిన ఐనవోలు గుడి మాజీ డైరెక్టర్ బండి సాయిలు సుమారు 50 మంది నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ పథకాలకు ఆకర్షితులై ఆదివారం వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పు కోవటం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీలో చేరిన వారికి కంటికి రెప్పలా కాపాడుకుందాం అలాగే మీరు కష్టపడి రాబోయే ఎలక్షన్లలో వరంగల్ ఎంపీ అభ్యర్థి కడియం కావ్య ని భారీ మెజారిటీతో గెలిపించాలని ఎమ్మెల్యే తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు, మండల అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్ నాయక్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు బానోతు భాస్కర్ నాయక్, మండల గ్రామ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు .

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే దొంతి

ఏప్రిల్ 21,నర్సంపేట ప్రజాకలం ప్రతినిది :ముత్తోజీపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాడుగుల మల్లారెడ్డి-విజయ దంపతుల కుమారుడు ప్రశాంత్ రెడ్డి రమ్య ల వివాహ మహోత్సవం నర్సంపేట పట్టణంలోని MAR ఫంక్షన్ హాల్ లో ఆదివారం జరగగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన నూతన వధూవరులను అశ్వదించిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి.. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్, జిల్లా అధికార ప్రతినిధి తక్కళ్లపెల్లి రవీందర్ రావు, నర్సంపేట మాజీ మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, నర్సంపేట మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్, చెన్నారావుపేట మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్, నర్సంపేట మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కత్తి కిరణ్, మండల నాయకుడు కాంపెల్లి విజేందర్ రెడ్డి, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తుమ్మలపెల్లి సందీప్, మహేశ్వరం మాజీ సర్పంచ్ మాడుగుల నిరంజన్ రెడ్డి, బిట్ల మనోహర్, తదితరులు పాల్గొన్నారు..





## రజక సంఘం నూతన అధ్యక్షుని ఏకగ్రీవ ఎన్నిక

ఎండపల్లి : ఏప్రిల్ 21 ( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం గుల్లకోట గ్రామంలో ఈరోజు ( చాకలి )రజక సంఘం నూతన అధ్యక్షులు గా రాగల్ల మొండయ్య ఏకగ్రీవ ఎన్నిక జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో లింగంపల్లి పాపయ్య కాంపెల్లి రాయమల్లు పోషమల్లు నారాయణ సంతోష్ మల్లయ్య శేఖర్ కటుకూరి రాజు గంగయ్య రాజవ్వ పోశవ్వ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు

## అక్రమ మద్యం పట్టివేత

మెట్ పల్లి: ఏప్రిల్ 21(ప్రజా కలం ప్రతినిధి) మల్లాపూర్ మండలంలో అక్రమంగా నిర్వహిస్తున్న దాబాను సీజ్ చేసి ఇరువది ఏడు లీడర్ల మద్యాన్ని పట్టుకున్నట్టు మల్లాపూర్ ఎస్సై కిరణ్ కుమార్ తెలిపారు ఆయన తెలిపిన వివరాల ప్రకారం




మండల కేంద్రంలో అక్రమంగా మద్యం అమ్ముతున్నారని నమ్మదగిన సమాచారం మేరకు దాబాపై దాడి చేసి 22,899 రూపాయల విలువైన మధ్యాన్ని పట్టుకున్నట్టు మరియు అక్రమ మద్యం అమ్ముతున్న దాబాను సీజ్ చేసినట్టు ఎస్సై కిరణ్ కుమార్ తెలిపారు దాడి చేసిన వారిలో ఎస్సై తోపాటు ఎస్బి రసీజ్ సిబ్బంది ఉ న్నారు

## పాత్రికేయులకు ఎలాంటి ఆసౌకర్యం కల్పించను..

### సోషల్ మీడియా ద్వారా బిజెపి కన్వీనర్ మదన్మోహన్ వెల్లడి.

రాయికల్,ఏప్రిల్ 21(ప్రజాకలం ప్రతినిధి)

రాయికల్ లో జరిగిన భారతీయ జనతా పార్టీ సమావేశంలో నేను పాత్రికేయ మిత్రులను ఉద్దేశించి అవమానించే పరంగా మాట్లాడానని కొన్ని వార్తలు చూడడం జరిగింది,కానీ నేను నిన్న వేదిక పైనుండి పాత్రికేయ మిత్రులను ఉద్దేశించి ఎలాంటి వాఖ్య కూడా చేయలేదు అని, భారతీయ జనతా పార్టీ ఎదుగుదలలో పాత్రికేయుల పాత్ర ఎంత ముఖ్యమో నాకు బాగా తెలుసు,ముఖ్యంగా రాయికల్ లో వృత్తి పట్ల పాత్రికేయుల నిబద్ధత, సమస్యలన్నీ వెలికి తీయడంలో వారి పాత్ర నాకు తెలియనిది కాదు అని బిజెపి జగిత్యాల నియోజకవర్గం అసెంబ్లీ కన్వీనర్ చిలకమర్రి మదన్మోహన్ అన్నారు.సోషల్ మీడియాలో వచ్చిన వార్తలు సరైనవి కావని భావిస్తూ,సోషల్ మీడియా ద్వారా మీకు విజ్ఞప్తి చేస్తున్నానని,భవిష్యత్తులో కూడా నా నుండి పాత్రికేయులకు ఎలాంటి అసౌకర్యం కలగదని నేను హామీ ఇస్తున్నాను అని బిజెపి నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ చిలకమర్రి మదన్ మోహన్ సోషల్ మీడియా ద్వారా పాత్రికేయులను కోరారు.



## విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు.

ఏప్రిల్ 21, ప్రజాకలం ప్రతినిధి. (వరంగల్/పర్వతగిరి)

ఆదివారం పర్వతగిరి మండల కేంద్రములో శ్రీ కంఠ మహేశ్వర స్వామి సురామాంభ సమేత శ్రీ వనం ఎల్లమ్మ మైసమ్మ దేవతల విగ్రహాల ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు, మండల అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్ నాయక్, ఎస్టి సెల్ మండల అధ్యక్షుడు బానోత్ భాస్కర్ నాయక్, ఎంపిటిసి బోట్ల మహేంద్ర, గౌడ రంగు కుమార్, సంఘం అధ్యక్షుడు పుల్లూరి సారయ్య, గౌడ సంఘం నాయకులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నల్ల బెల్లం పట్టుకున్న పోలీసులు



నెక్కొండ ఏప్రిల్ 21 (ప్రజా కలం): నెక్కొండ రైల్వే స్టేషన్ పరిధిలో నల్ల బెల్లం పట్టిక రవాణా చేస్తున్నారని నమ్మదగిన సమాచారం మేరకు తనిఖీలు నిర్వహించగా మహబూబాబాద్ జిల్లా కేవ్ల తండాకు చెందిన భూక్య సోమ్లు తండ్రి వాల్య పట్టుబడ్డారు మహారాష్ట్ర లోని బల్లార్షా ఏరియా నుండి 31,500 విలువ గల 75 కేజీల నల్ల బెల్లం , 10 కేజీల పట్టిక స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై మహేందర్ రెడ్డి తెలిపారు వారితో కానిస్టేబుల్ కళ్యాణ్ ఉన్నారు.

## క్రీడలు మానసికోళ్లసం మనిషికి, మనిషికి మధ్య ప్రేమానురాగాలు పెంచుతాయి

**- క్రీడాకారులు సమ్మర్ క్యాంపును వినియోగించుకోవాలి**

**-క్రికెట్ సమ్మర్ క్యాంప్ ప్రారంభోత్సవంలో గజ్వేల్ సిఐ సైద**



**గజ్వేల్:21 ఏప్రిల్ 2024 ( ప్రజా కలం ప్రతినిధి )**

హెచ్ సీ ఏ మరియు ఉమ్మడి మెదక్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ సహకారంతో గజ్వేల్ నియోజకవర్గ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అధ్యక్షులు హరి చంద్రప్రసాద్ సారధ్యంలో క్రికెట్ సమ్మర్ క్యాంపును ఆదివారం గజ్వేల్ సీఐ సైదా అదనపు సిఐ ముత్యం, జిల్లా బాలల సంక్షేమ సమితి సభ్యులు దేశబోయిని దేశబోయిన నర్సింలు సమ్మర్ క్రికెట్ క్యాంపును ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువ క్రీడా కారులు సమ్మర్ క్యాంపును వినియోగించుకోని ముందుకు సాగాలని యువత చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని, అందుకు తల్లిదండ్రులు కూడా సహకరించాలని కోరారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి పెంపొందించడమే కాక మనిషికి, మనిషికి మధ్య ప్రేమానురాగాలు పెంచుతాయని క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించి, క్రీడల్లో పాల్గొని తమ ప్రతిభను కనబరిచి దూరాలవాట్లకు దూరంగావుంటు స్నేహపూర్వకం ప్రదర్శించాలని కోరారు .ఈ కార్యక్రమంలో అదనపు సిఐ ముత్యం,జిల్లా బాలల సంక్షేమ సమితి సభ్యులు దేశబోయిని నర్సింహులు, క్రికెట్ అసోసియేషన్ ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేందర్ రెడ్డి గజ్వేల్ నియోజకవర్గ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు హరిచంద్రప్రసాద్, లయన్స్ అఫ్ స్నేహ అధ్యక్షులు శ్రీనివాస్, గజ్వేల్ అసోసియేషన్ సభ్యులు బాకీ స్వామి, ఎండీ.గౌస్, ఎండీ.లతీఫ్ ఖాన్ బి. రవి, గోపి, భాస్కర్, శ్రీను, ఖాజాపాషా మరియు క్రాడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళ అదృశ్యం, కేసు నమోదు

ఎల్లారెడ్డి ఏప్రిల్ 21 ప్రజాకలం ప్రతినిధి : ఓ వివాహిత మహిళ ఇంట్లో ఎవరికీ చెప్పకుండా వెళ్ళిపోయిన సంఘటన మండలంలోని సోమార్ పేట గ్రామంలో చోటుచేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు ఎస్ఐ బొజ్జ మహేష్ తెలిపిన ప్రకారం ఇలా ఉన్నాయి. ఎల్లారెడ్డి మండలంలోని సోమర్పేట్ గ్రామానికి చెందిన కొండ లావణ్య అనే మహిళ ఈనెల 20వ తేదీ ఉదయం 11 గంటలకు ఇంట్లో ఎవరికి చెప్పాపెట్టకుండా వెళ్లిపోయినట్లు ఆయన తెలిపారు.



అనంతరం ఆమె ఆచూకీ గురించి భర్త, కుటుంబ సభ్యులు కలిసి బంధువుల ఇండ్లలో ఎంత గాలించినా ఫలితం లేకపోయింది. దీంతో ఆమె భర్త కొండ మహిపాల్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు మహిళ అదృశ్యం కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నామన్నారు. అదృశ్యమైన కొండ లావణ్య ఆచూకీ ఎవరికైనా తెలిస్తే ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్లో 8712686160 నెంబర్ కు తెలియపరచాలని ఎస్సై సూచించారు.

## దుబ్బాక నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ సమన్వయకర్తగా రణం శ్రీనివాస్ గౌడ్

దుబ్బాక / దౌల్తాబాద్ ప్రజాకలం ప్రతినిధి ఏప్రిల్ 21.

పార్టీ కోసం పనిచేసిన ప్రతి ఒక్కరికి గౌరవం ఉంటుందని మాజీ మంత్రి హరీష్ రావు, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దుబ్బాక నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ



సమన్వయకర్తగా రణం శ్రీనివాస్ గౌడ్ ను నియమించడం జరిగింది. గత 20 సంవత్సరాల నుండి పార్టీ కోసం పని చేస్తున్న నాయకుడు, ఉద్యమకారుడు రణం శ్రీనివాస్ గౌడ్ అని అన్నారు. పార్టీ కోసం, కార్యకర్తల కోసం అన్నివేళలా అందుబాటులో ఉంటూ సేవలందించిన రణం శ్రీనివాస్ గౌడ్ సేవలను గుర్తించి దుబ్బాక నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ సమన్వయకర్తగా నియమించడం జరిగిందని వారు తెలిపారు. మెదక్ పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో బిఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పని చేయాలని పేర్కొన్నారు. మామూలు కార్యకర్త నుండి దుబ్బాక నియోజకవర్గ సమన్వయకర్తగా పార్టీ గుర్తించి ఈ పదవిని అప్పగించడం జరిగింది. బీసీలకు దక్కిన గుర్తింపుగా వారుతెలిపారు. ఈ సందర్భంగా రుణం శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ నాపై నమ్మకముంచి దుబ్బాక నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ సమన్వయకర్తగా నియమించినందుకు మాజీ మంత్రి హరీష్ రావు, దుబ్బాక నియోజకవర్గం ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. దౌల్తాబాద్ మండలంలో ఏ విధంగా కట్టుబడి పని చేశానో, అదేవిధంగా దుబ్బాక నియోజకవర్గ స్థాయిలో కూడా అదేవిధంగా పనిచేస్తానని ఆయన తెలిపారు.

# బిఆర్ఎస్ అభ్యర్థి ఓటమి ఖాయం



గజ్వేల్: 21 ఏప్రిల్ ( ప్రజా కలం ప్రతినిధి ) మాకు తీరని అన్యాయం జరిగిందని గజ్వేల్ ఆర్ అండ్ ఆర్ కాలనీ లో నివాసం ఉంటున్న మల్లన్న సాగర్ ముంపు గ్రామాల నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు ఆదివారం గజ్వేల్ ప్రెస్ క్లబ్ లో మల్లన్న సాగర్ భూ నిర్వాసితులు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 100 రోజుల కాంగ్రేస్ ప్రభుత్వాన్ని అప్రతిష్ట పాలు చేయడానికి ఇక్కడ కొందరు అధికారులు పనిచేస్తున్నారని ఆరోపించారు. గత ప్రభుత్వ పెద్దల మెప్పుపొందడానికే అప్పటి కలెక్టర్ వెంకట్రామిరెడ్డి పనిచేశారని మండిపడ్డారు. మాయమాటలు చెప్పి ప్రాజెక్ట నిర్మాణానికి, సరిగ్గా నష్టపరిహారం ఇవ్వకుండానే మా భూములను లాక్కున్నారని, ఆవేదన వ్యక్తంచేశారు. గతంలో వెంకట్రామిరెడ్డి కలెక్టర్ గా ఉండి న్యాయ స్థానం ఇచ్చిన తీర్పును, చట్టాలను, గౌరవించలేదని, మాకు తీరని అన్యాయం చేశారని పేర్కొన్నారు. గజ్వేల్ లో నిర్మించిన డబుల్ బెడ్ రూంలలో తాత్కాలికంగా ఉంటున్నామని, జలాశయంలో భూముల కోల్పోయిన మాకు ప్యాకేజీలు రాగానే గజ్వేల్ లబ్దిదారులకు రెండు పడకల గదులను అప్పగిస్తామని తెలిపారు. శనివారం మాజీమంత్రి హరీష్ రావు మీడియా సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా ఆర్ అండ్ ఆర్ కాలనీ నిర్మించామని, బూటకపు మాటలు మాట్లాడుతున్నాడని వాపోయారు. రాబోయే ఎంపీ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి ఓటమి ఖాయమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలోఎండి హయతుద్దీన్, శ్రీనివాస్ రెడ్డి, అశోక్ , మధుసూదన్ రెడ్డి, తిరుపతి, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు

## నల్ల పోచమ్మ విగ్రహ ప్రతిష్ట మహోత్సవం లో పాల్గొన్న ఎన్ సీ సంతోష్



గజ్వేల్:21 ఏప్రిల్ ( ప్రజా కలం ప్రతినిధి )

ప్రజ్ఞాపూర్ నల్ల పోచమ్మ కాలనీ లో ఆదివారం శ్రీ ముత్యాలమ్మ శ్రీ నల్ల పోచమ్మ విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న యువ నాయకుడు సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్ సీ సంతోష్,ముత్యాలమ్మ ,నల్ల పోచమ్మ విగ్రహాల దాత ముస్త్యాల కిషన్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మ దయ ఉంటే అంతా మంచి జరుగుతుందని,ప్రతి ఒక్కరూ దైవ భక్తి కలిగి ఉండాలని కోరుకుంటూ విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు వైభవంగా నిర్వహించడం అభినందనీయం అని ఆలయ కమిటీ సభ్యులను అభినందించారు.

ఈ కార్యక్రమంలో గుండ్ర రామచంద్రం, సైదమొల్ల మల్లేష్, నర్సయ్య, బిక్షపతి, నరేష్, దుర్గయ్య, యాదగిరి, దత్తయ్య, భద్రి,రాజు, గుండ్ర నర్సింలు, సాయిలు ఆలయ కమిటీ సభ్యులు భక్తులు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు


## దేశ రక్షణ అందరి బాధ్యత - రిటైర్డ్ ఆర్మీ జవాన్



దుబ్బాక / రాయపోల్ ప్రజాకలం ప్రతినిధి ఏప్రిల్ 21.

దేశవాసులుగా ఈ మాతృభూమిని రక్షించుకోవడం దేశంలో ఉన్న ప్రతి ఒక్కరి బాధ్యత అని రిటైర్డ్ ఆర్మీ జవాన్ నీల చంద్రం తెలిపారు. గజ్వేల్ మండల పరిధిలో ఉన్న గిరిపల్లి గ్రామానికి చెందిన ఆర్మీ జవాన్ పిట్ల భాను ప్రసాద్ కుటుంబాన్ని కలిసి వారి యోగక్షేమాలు తెలుసుకోవడంతో పాటు వారి కష్టసుఖాల్లో రిటైర్డ్ ఆర్మీ జవానుగా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఉన్న ఏకైక కుమారుడిని దేశ రక్షణ కోసం సరిహద్దుల్లోకి పంపించిన వారి తల్లిదండ్రులని అభినందించారు. దేశానికి రక్షణగా నిలిచే సైనికులు కూడా భద్రంగా తిరిగి ఇల్లు చేరుకోవాలి అంటే కేంద్రంలో నరేంద్ర మోడీ నాయకత్వం ఉండాలని, ఆర్మీ కుటుంబాలు వారి బంధుమిత్రులు శ్రేయోభిలాషులందరితో కమలం పువ్వు గుర్తు మీద ఓట్లు వేయించి నరేంద్ర మోడీకి గిఫ్టుగా మెదక్ పార్లమెంట్ స్థానం నుంచి మాధవినేని రఘునందన్ రావును గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మండల బిజెపి జనరల్ సెక్రెటరీ వెంకట్ గౌడ్, పిట్ల రాజు, బండారు శ్రీను, ఈశ్వర్ దర్మేందర్, భీమరి స్వామి తదితరులు పాల్గొన్నారు.

## రాములోరి రథ ఊరేగింపు



దుబ్బాక / రాయపోల్, ప్రజాకలం ప్రతినిధి ఏప్రిల్ 21.

దౌల్తాబాద్ మండలం ఇందుప్రియాల్ గ్రామంలో జరుగుతున్న శ్రీ సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాల్లో బాగంగా ఆదివారం శ్రీ సీతారామ చంద్రస్వామి బ్రహ్మోత్సవాల లో భాగంగా రథంపై సీతారామచంద్ర స్వామి ని గ్రామంలో ఊరేగారు. ఈ ఉత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని రథాన్నిలాగారు. శ్రీ సీతారాముల రథోత్సవం భక్తుల జయ జయ ధ్వనుల మధ్య గ్రామంలో ప్రధాన వీధుల్లో ఊరేగింపు నిర్వహించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది రథోత్సవం సందర్భంగా భక్తులు స్వామి వారికి మంగళహారతులు అందించి ముక్కులు చెల్లించుకున్నారు. ఇందుప్రియల్ గ్రామంలో రథోత్సవంకు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలు తరలివచ్చారు. కాగా బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం రోజున పుష్పయాగం. ఉద్వాసన బలులు, సప్తవరుణ. ఏకాంతసేవ, పూర్ణాహుతి తదితర పూజ కార్యక్రమాలతో సీతారామ చంద్ర స్వామి అధ్యయన బ్రహ్మోత్సవాలు ముగుస్తాయని ఆలయ ధర్మకర్త మండలి చైర్మన్ అన్నా రెడ్డి గారి సుభాష్ రెడ్డి పేర్కొన్నారు. ఇందుప్రియాల్ గ్రామంలో శీ సితారామచంద్రస్వమి అధ్యయన బ్రహ్మోత్సవాలకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయడం పట్ల ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో భక్తులు. ప్రజాప్రతినిదులు పూరోహితులు తదితరులు పాల్గొన్నారు.

## అనంతరావుపల్లి లో ఘనంగా గ్రామ దేవతల ప్రతిష్టా మహోత్సవం


**గ్రామంలో వెల్లి విరిసిన ఆధ్యాత్మిక పరిమళం**

**గ్రామదేవతల అనుగ్రహంతో అందరూ బాగుండాలి**

**తాజా మాజీ సర్పంచ్ దాసరి మహేందర్**

**గజ్వేల్ మండలం:21 ఏప్రిల్ 2024 ( ప్రజా కలం ప్రతినిధి )**

గజ్వేల్ మండలం అనంతరావుపల్లి గ్రామంలో నాభి శిలా గ్రామదేవతల ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాలు వైభవంగా నిర్వహిస్తున్నారు ఆదివారం గ్రామ



తాజా మాజీ సర్పంచ్ దాసరి మహేందర్ మాట్లాడుతూ నాభిశిల , శ్రీ దుర్గా మాత, ఎల్లమ్మ మహంకాళి అమ్మ మత్తడి పోచమ్మ , విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు గత మూడు రోజుల నుండి అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తూ ఉన్నారని ఈ మహత్తర కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతూ గ్రామదేవతల అనుగ్రహంతో అందరూ బాగుండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పురోహితులు ఆంజనేయ శర్మ, దుర్గామాత ఆలయ కమిటీ అధ్యక్షులు దావుగారి యాదయ్య, గౌరవ అధ్యక్షులు మహేందర్, ఉపాధ్యక్షులు మల్లేశం యాదవ్, బైరం శివకుమార్, రజనీకాంత్, ప్రభాకర్, కోశాధికారి కొమరయ్య, సత్యనారాయణ, సుధాకర్, బాలన్ రావు, ప్రధాన కార్యదర్శి మల్లేష్ యాదవ్, కార్యదర్శి లక్ష్మణ్ రావు,కమిటీ సభ్యులు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు

## కొమరవెల్లి మల్లన్న స్వామికి విరాళం అందజేసిన ఇనకొండ చంద్రారెడ్డి

గజ్వేల్ నియోజకవర్గం:21 ఏప్రిల్ 2024 ( ప్రజా కలం ప్రతినిధి )

కొమరవెల్లి మల్లన్న స్వామి ఆలయానికి ఒక లక్ష నూట పదహారు రూపాయల విరాళం అందజేసిన ప్రముఖ వ్యాపారవేత్త ఇనకొండ చంద్రారెడ్డి ఆదివారం గజ్వేల్ నియోజకవర్గం మర్కుక్ మండల బి ఆర్ ఎస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు మ్యాకల కనకయ్య ముదిరాజ్ ప్రముఖ వ్యాపారవేత్త ఇనకొండ చంద్రారెడ్డి తో కలిసి కొమరవెల్లి మల్లన్న స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఇనకొండ చంద్రారెడ్డి మనుమడు భవిక్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా మల్లన్న ఆలయానికి 1,0116 రూపాయలు విరాళం అందజేసిన ఇనకొండ చంద్రారెడ్డి ఈ సందర్భంగా మ్యాకల కనకయ్య మాట్లాడుతూ మల్లన్న స్వామి ఆశీర్వాదంతో అందరూ బాగుండాలని హైదారాబాద్ కు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త ఇనకొండ చంద్రారెడ్డి ఎన్నో దేవాలయాలకు విరాళాలు అందజేస్తారని అందులో భాగంగా వారి మనుమడు భవిక్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మల్లన్న ఆలయానికి విరాళం అందజేయడం జరిగిందని వారితో పాటు మల్లన్న స్వామి వారిని దర్శించుకోవడం సంతోషంగా ఉందని దేవదేవుల్ల అనుగ్రహంతో ఇనకొండ చంద్రారెడ్డి కుటుంబం నిండు నూరేళ్లు ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు



# బీఆర్ఎస్ మునిగిపోయే నావా

## -సంక్షేమ పథకాలకు ఆకర్షితులయ్యే కాంగ్రెస్ లోకి చేరికలు
## -టీ.పీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్



మేడిపల్లి (ప్రజాకలం) : బీఆర్ఎస్ పార్టీ ఇక మునిగిపోయే నావా అని అ పార్టీకి మనుగడ లేకనే అ పార్టీ నేతలు అనేక మంది కాంగ్రెస్ పార్టీ లో చేరుతున్నారని టీ.పీసీసీ ఉపాధ్యక్షుడు, మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. ఆదివారం నాడు పీర్జాదిగూడ మునిసిపల్ కార్పొరేషన్ 12,22,13 వ డివిజన్ల కార్పొరేటర్లు అమర్ సింగ్, భీమ్ రెడ్డి నవీన్ రెడ్డి,తూంకుంట్ల ప్రసన్న లక్ష్మీ శ్రీధర్ రెడ్డిల ఆధ్వర్యంలో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి అధ్యక్షతన జరిగిన సభలో వందలాది మంది బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

ఈ చేరికల సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిధులుగా టీపిసీసీ ఉపాధ్యక్షులు మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ వజ్రేష్ యాదవ్,మాజీ శాసనసభ్యులు మలిపెద్ది సుధీర్ రెడ్డి,పట్నం రినిష్ రెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు చేరికల కమిటీ వేముల మహేష్ గౌడ్,వంగేటి ప్రభాకర్ రెడ్డి లు పాల్గొని కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ గత పది సంవత్సరాల కేసీఆర్ పాలనలో రాష్ట్రం అధోగతి పాలైందని మిగులు బడ్జెట్ తో ఏర్పడిన రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మిగిల్చిన చరిత్ర బీఆర్ఎస్ ప్రభుత్వానిదని ఎద్దేవా చేశారు. ప్రస్తుతం బీఆర్ఎస్ పార్టీది గడిచిన చరిత్ర అని త్వరలోనే అ పార్టీ మునిగి పోవాడం ఖాయమని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఏర్పడిన ప్రజాప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై అనేక మంది పార్టీలోకి వస్తున్నారని అన్నారు.

గత పది సంవత్సరాలు కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ సర్కారు తెలంగాణకు తీరని అన్యాయం చేసిందని ఇప్పుడు ఏం ముఖం పెట్టుకుని మళ్ళీ తెలంగాణలో ఓట్లు అడుగుతున్నారని ప్రశ్నించారు. మల్కాజిగిరి పార్లమెంట్ ను గెలిపించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కానుకగా ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్,కార్పొరేటర్లు,కాంగ్రెస్ పార్టీ కమిటీ సభ్యులు,సీనియర్ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు,మహిళా నాయకులు,కార్యకర్తలు,అభిమానులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### కార్పొరేటర్లు అమర్ సింగ్, నవీన్ రెడ్డి ఆధ్వర్యంలో చేరికలు
## కాంగ్రెసులోకి భారీ వలసలు



మేడిపల్లి(ప్రజా కలం) :పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీలోకీ పెరుగుతున్న వలసలతో బి.ఆర్.ఏస్ పార్టీ రోజు రోజుకి మరింత బలహీన పడుతుంది.పీర్జాదిగూడ కార్పొరేషన్ పరిధిలోని 12వ డివిజన్ అమర్ సింగ్,22వ వార్డు భీమ్ రెడ్డి నవీన్ రెడ్డి ఆధ్వర్యంలో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి అధ్యక్షతన భారీ సంఖ్యలో వందలాది కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ చేరికల సమావేశానికి ముఖ్య అతిధులుగా పట్నం సునీత మహేందర్ రెడ్డి తనయుడు పట్నం రినీష్ రెడ్డి,టీపిసీసీ ఉపాధ్యక్షులు మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ వజ్రేష్ యాదవ్,మాజీ శాసనసభ్యులు మలిపెద్ది సుధీర్ రెడ్డి,బి బ్లాక్ అధ్యక్షులు చేరికల కమిటీ వేముల మహేష్ గౌడ్,వంగేటి ప్రభాకర్ రెడ్డి వీరిని కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్,కార్పొరేటర్లు,కాంగ్రెస్ పార్టీ కమిటీ సభ్యులు,సీనియర్ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు,మహిళా నాయకులు,కార్యకర్తలు,అభిమానులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

### -మాజీ ఎంపిటిసి కందాడి శ్రీరామ్ రెడ్డి

మహేశ్వరం (ప్రజా కలం )

క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీర దారుఢ్యానికి ఎంతో దోహదపడతాయని మాజీ ఎంపిటిసి కందాడి శ్రీరామ్ రెడ్డి అన్నారు. గత పక్షం రోజులుగా నాదర్ గుల్ లో జరుగుతున్న




నాదర్ గుల్ ప్రీమియర్ లీగ్ ( ఎన్ పి ఎల్ ) ఆదివారంతో ముగిసింది. ఫైనల్స్ లో నాదర్ గుల్ రాయల్స్, నాదర్ గుల్ క్యాపిటల్స్ తలపడగా రాయల్స్ విజేతగా నిలిచింది. విజేత జట్టుకు రూ. 55,555, ఎల్చల పురుషోత్తం రెడ్డి, రన్నర్ జట్టు క్యాపిటల్ కు రూ. 33,333 లను బంగారు బాబు అందజేశారు. ఫైనల్ జట్టు విజేత రాయల్స్ ఫ్రాంజైసర్ వి. సుభాన్ యాదవ్, రన్నర్ జట్టు ఫ్రాంజైసర్ శివ ప్రసాద్, నిర్వాహకులు వై సుభాష్ రెడ్డి, టీ. రజినీకాంత్ యాదవ్, అనిల్ రెడ్డి, హరి, హరీష్ రెడ్డి, విజయ్, స్థానిక నాయకులు వై. శ్రీధర్ రెడ్డి, ఆంజనేయులు, మహేంద్ర యాదవ్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగులను మోసం చేసిన కేంద్ర ప్రభుత్వం

### -చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి

మహేశ్వరం (ప్రజా కలం )

నిరుద్యోగులను మోసం చేసింది . కేంద్ర ప్రభుత్వం కదా అని చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి ప్రశ్నించారు. మహేశ్వరం నియోజకవర్గం సరూర్నగర్ లో చేవెళ్ల



పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజీత్ రెడ్డికి మద్దతుగా సాగుతున్న జైత్రయాత్ర వేలాదిగా తరలి వచ్చిన ప్రజలు ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు తీగల కృష్ణారెడ్డి, పిసిసి ప్రతినిధి దీపా భాస్కర్ రెడ్డి సరూర్నగర్ డివిజన్ ఎన్నికల ఇంచార్జ్ బాలాపూర్ కార్పొరేటర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి, మహేశ్వరం నియోజకవర్గ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బేర బాల కిషన్ (బాలన్న ) మాజీ కార్పొరేటర్ పారుపల్లి అనిత దయాకర్ రెడ్డి ఆధ్వర్యంలో రంజిత్ రెడ్డి గారికి ఘన స్వాగతం పలికారు.. ఈ సందర్భంగా సరూర్నగర్ డివిజన్ హుడా కాంప్లెక్స్ చౌరస్తాలో సరూర్నగర్ మున్సిపల్ ఆఫీస్ ఎదురుగా సభలో ప్రజల ఉద్దేశించి రంజిత్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నిరుద్యోగులను పూర్తిగా అన్యాయం చేసిందని రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి యువకుల భవిష్యత్తును నాశనం చేసిందని నాలుగు నెలల్లోనే రేవంత్ రెడ్డి ప్రభుత్వం కార్యక్రమాల పట్ల ప్రత్యేక చొరవ చూపుతూ తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని విధాల్లో అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నదని తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీని గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారని బిజెపి అభ్యర్థికి అసలు తెలుగు మాట్లాడడమే రాదని అసలు ప్రజలను గుర్తుపట్టడని ఈ రెండు మూడు రోజులుగా చేవెళ్ల నియోజకవర్గంలో ఎక్కడ తిరిగినా ప్రజలు అఖండ స్వాగతం పలుకుతున్నారని చేవెళ్ల పార్లమెంట్లో లక్ష ఓట్లతో కాంగ్రెస్ పార్టీ గెలవబోతుందని రంజిత్ రెడ్డి జోష్యం చెప్పారు.



# శ్రీ చైతన్య విద్యార్థుల ప్రభంజనం

## పాఠశాల విద్యార్థులను అభినందించిన
## పాఠశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య




మహేశ్వరం (ప్రజా కలం )

మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ పట్టణంలో శ్రీ చైతన్య పాఠశాలలో గత నవంబర్ మాసంలో ఐ ఎన్ టి ఎస్ ఓ పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఆ పరీక్షల్లో చాలామంది విద్యార్థులు పాల్గొన్నారు 8వ తరగతి చదువుతున్న బట్ట జోత్స్న ప్రియ అనే విద్యార్థిని మొదటి స్థానాన్ని సంపాదించుకొని లెనోవా ట్యాబ్ సొంతం చేసుకున్నారు. ఆరవ తరగతి శుభం సింగ్,సంగీత, ఏడవ తరగతికి చెందిన తపస్విని,శివ లావణ్య ,ఎనిమదవ తరగతికి చెందిన రెబుక, యువిక, హరిణి 9వ తరగతికి చెందిన గౌతం సాగర్,వైష్ణవి తదితరులు స్వర్ణ పథకాన్ని గెలుచుకున్నారు. మూడవ తరగతి వి.చైత్ర, భవిషలు తృతీయ బహుమతి, రెండవ తరగతి యశస్వి, అన్నయ్య గుప్త మరియు ఒకటవ తరగతి ప్రణతి స్పెషల్ బహుమతి పొందారు. 22 మంది విద్యార్థులు కన్సోలేషన్ బహుమతులు గెలుచుకున్నారు. ఈ విషయంపై పాఠశాల ప్రిన్సిపల్ ప్రకాష్ పిల్లలను అభినందించారు. అన్ని కార్యక్రమాలలో పోటీ పరీక్షల్లో క్రీడా రంగాలలో అన్నింటిలో వారి యొక్క ప్రతిభను కనబరిచి ఇలాంటి బహుమతులను మరెన్నో గెలవాలని ఆశించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య మేడం, స్టేట్ కోఆర్డినేటర్ జయరాజు, ఏజీఎం ఖాసీం అలీ, అకాడమిక్ కోఆర్డినేటర్ రమేష్, అకాడమిక్ డీన్ సైదులు , సి- బ్యాచ్ ఇంచార్జ్ వెంకటయ్య, ప్రైమరీ ఇన్చార్జి కల్పన, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# దేశంలో మూడోసారి నరేంద్ర మోడీ గెలుపు ఖాయం

## - కె.వి.ఆర్ రోడ్ షోకు భారీ స్పందన
## - చేవెళ్ల బిజెపి పార్టీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి



చేవెళ్ల, (ప్రజా కలం )

భారతీయ జనతా పార్టీ చేవెళ్ల నియోజకవర్గం అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నారు. ఆయన చేపట్టే యాత్రలు రోడ్ షోలకు ప్రజల నుంచి భారీ స్పందన వస్తోంది. ఆదివారం సాయంత్రం శేర్లింగంపల్లిలో కొండా విశ్వేశ్వర్ రెడ్డి భారీ రోడ్ షో నిర్వహించారు. శేర్లింగంపల్లి కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన రోడ్ షో గంగారం, సత్యనారాయణ ఎన్ క్లేవ్ లైవ్, దీప్తి శ్రీనగర్, ఎమ్ఏ నగర్, ప్రశాంత్ నగర్, జెపి నగర్, మియాపూర్, బొల్లారం చౌరస్తా, మైత్రి నగర్ కమాన్, మదినగూడ విలేజ్ ప్రాంతాల్లో సాగింది. కొండా విశ్వేశ్వర్ రెడ్డి రోడ్ షోకు చుట్టుప్రక్కల ప్రాంతాల నుండి భారీ సంఖ్యలో ప్రజలు బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. సందర్భంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో మూడోసారి నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతీయ జనతా పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతుందని ధీమా వ్యక్తం చేశారు.

కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల పేర్లు రాష్ట్ర ప్రజలను మోసం చేసిందని ఆయన ఆరోపించారు. ఇప్పుడు ఇదే గ్యారెంటీలు పేరు చెప్పి దేశ ప్రజలను కూడా మోసం చేసేందుకు ప్రయత్నిస్తుందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ మోసపు గ్యారంటీలను దేశ ప్రజలు నమ్మరని దేశాభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న నరేంద్ర మోడీని భారీ మెజార్టీతో గెలిపిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ అని అయిపోయిందని ఆ పార్టీ అధినేత కేసీఆర్ మాటలను తెలంగాణ ప్రజలు విశ్వసించడం మానేశారని కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఎద్దేవా చేశారు.







# మంఖల్ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

### కొండేటి సూపర్ స్పెషాలిటి హాస్పిటల్ ఆధ్వర్యంలో మంఖల్ లో ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన మున్సిపల్ కౌన్సిలర్లు బాకి విలాస్, బూడిద తేజస్విని శ్రీకాంత్ గౌడ్




**మహేశ్వరం (ప్రజా కలం)** మంఖల్ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని మున్సిపల్ కౌన్సిలర్లు బాకి విలాస్,బూడిద తేజస్విని శ్రీకాంత్ గౌడ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపల్ మంఖల్ గ్రామంలో మున్సిపల్ వార్డు కార్యాలయంలో ఆదివారం నాడు కొండేటి సూపర్ స్పెషాలిటి హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని మున్సిపల్ కౌన్సిలర్లు బాకి విలాస్,బూడిద తేజస్విని శ్రీకాంత్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంఖల్ ప్రజల కోసం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని కొండేటి సూపర్ స్పెషాలిటి వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

పేద ప్రజలకు సామాన్య ప్రజలకు అందుబాటులో వైద్యం అందిస్తూ అందరి ఆదరణ పొందుతూ పేరు ప్రఖ్యాతలు సంపాదించాలని కోరారు. దాదాపు 300 మంది రోజులకు ఉచితంగా బీపీ షుగర్ చెక్ అప్ చేసి ఉచితంగా మందులను పంపిణీ చేయడం జరిగిందని వైద్య బృందం తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు యాదయ్య, డా? ప్రమోద్ కుమార్ జనరల్ ఫిజీషియన్,డా? సౌమ్య శ్రీ, డాక్టర్ ఎంబిబిఎస్,ఎమ్మెస్ ఓబిజి,జి వై ఎన్,ఉస్మానియా, డా దీప్తి ఎంబిబిఎస్ ఎండి రేడియాలజీ, కొండేటి,యం.డి. ఆఫ్రోజ్ కొండేటి హాస్పిటల్ సీఈవో తదితరులు పాల్గొన్నారు.

# కొండాకు అండగా మహేశ్వరం ఉండాలి

**-శ్రీ రాజరాజేశ్వరాలయంలో శివయ్యకు పూజలు**
**- ప్రధాని మోదీజీతోనే దేశ భద్రత ప్రగతి**
**-1వ బూత్ లో ఇంటి ఇంటి ప్రచారంలో అందెల శ్రీరాములు యాదవ్**



**మహేశ్వరం, ఏప్రిల్ 21, (ప్రజా కలం )** వచ్చే ఎంపీ ఎన్నికలు దేశం కోసం జరుగుతున్నాయని మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్ అన్నారు. మహేశ్వరం పట్టణంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. తొలుత ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి విజయం కోసం శ్రీ రాజరాజేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు చేశారు.

ంతరం అధ్యక్షులు ఒగ్గు శ్రీశైలం, స్థానిక ఎంపీటీసీలు పోతర్ల సుదర్శన్ యాదవ్, శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో కాలనీల్లో విస్తృతంగా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా అందెల శ్రీరాములు మాట్లాడుతూ... బీఆర్ఎస్ కు ఓటు వేస్తే బుడిదలో పోసిన పన్నీరు అవుతుందన్నారు. కాంగ్రెస్ కు ఓటు వేస్తే దేశం మరో దశాబ్దం దేశాభివృద్ధి వెనక్కి పోతుందన్నారు. అఖండ భారత్ సమగ్ర అభివృద్ధి, భద్రతకు ప్రధాని నరేంద్రమోడీజీని మరోసారి ఆశీర్వాదించాలని ఓటర్లను కోరారు. దేశ భవిష్యత్ కోసం ప్రతీ ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు .

ఈ కార్యక్రమంలో కాకి పరమేశ్ ముదిరాజ్, చింటు పోతురాజు, పంతులాల్ సంతు నాయక్, బూత్ అధ్యక్షులు అనప నరేష్, మోతే యాదయ్య మరియు చందు, నగేష్, కానాపురం రవి, కాకి గిరి, చిప్పిచెట్టి రాఘవేందర్, మోతా మల్లేష్, అత్తిలి నరసింహ, సత్యప్రసాద్, నమో శ్రీశైలం యాదవ్, సందుల గణేష్ సహా బీజేపీ, బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.






# అద్భుతంగా బైక్ ర్యాలీ

**-కదం తొక్కిన శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు**
**- ఐదు వేల బైకులతో భారీ ర్యాలీ**
**- కాంగ్రెస్ కి ఓటు వేయండి - డాక్టర్ రంజిత్ రెడ్డి ని గెలిపించండి**
**మరొకసారి ఇందిరమ్మ రాజ్యాన్ని తీసుకురావాలి -రఘునాథ్ యాదవ్**



**శేర్లింగంపల్లి ఏప్రిల్ 21 ప్రజా కలం న్యూస్ ప్రతినిధి:** శేరిలింగంపల్లి లోని ఆల్విన్ కాలనీ డివిజన్ నుండి వివి నగర్ డివిజన్, హైదర్ నగర్ డివిజన్, మియాపూర్ డివిజన్ మీదగా చందానగర్ డివిజన్ వరకూ కొనసాగిన బైక్ ర్యాలీ అద్భుతంగా విజయవంతం అయ్యింది . కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ జి రంజిత్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ ర్యాలీలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు రఘునాథ్ యాదవ్ , ఎంబీసీ కార్పొరేషన్ డెవలప్మెంట్ చైర్మన్ జేరిపేటి జైపాల్ , శేరిలింగంపల్లి ఇంచార్జ్ జగదీష్ గౌడ్ ,పాల్గొని బైక్ ర్యాలీని విజయవంతం చేశారు. డాక్టర్ రంజిత్ రెడ్డి మాట్లాడుతూ పది సంవత్సరాల బిజెపి పాలనలో ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడ్డారని, అభివృద్ధి అనే మాట పక్కకు పెట్టారని, శేరిలింగంపల్లిలో కేంద్ర ప్రభుత్వంచే ముడిపడి ఉన్న ఎన్నో సమస్యలు పరిష్కరించలేదని వారు చెప్పారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి రఘునాథ్ యాదవ్ మాట్లాడుతూ “ఈ పార్లమెంట్ ఎన్నికలలో చేవెళ్ల అభ్యర్థి డాక్టర్ జి రంజిత్ రెడ్డి ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని, మరొకసారి ఇందిరమ్మ రాజ్యాన్ని తీసుకురావాలని శేరిలింగంపల్లి ఓటర్స్ కి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని అన్ని డివిజన్లో నుంచి కాంగ్రెస్ పార్టీ పెద్దలు, కంటెస్టెడ్ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, డివిజన్ ఇన్చార్జులు, మైనారిటీ సోదరులు, మహిళా సోదరీమణులు, యువ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, సేవాదళ్ నాయకులు మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.



# ఫార్చున్ స్టెనో అకాడెమీ నూతన బ్యాచ్ ప్రారంభం ట్రైనర్ రమేష్

**హైదరాబాద్, ఏప్రిల్ 20, (ప్రజా కలం)** ఎస్ఎస్సి -డాక్టర్ సి, డి, ఆర్ఆర్ బి స్టెనోగ్రాఫి శిక్షణా మొదలైంది. కొత్త నోటిఫికేషన్ విడుదల కానున్న నేపథ్యంలో మరో వచ్చే 6 నెలలో పడుతున్నాటు వంటి మంచి ఉద్యోగ అవకాశాలకి నూతన బ్యాచ్ ప్రారంభం అవుతుందని ట్రైనర్ రమేష్ తెలిపారు. హైదరాబాద్ దిల్సుఖ్నగర్ పూర్తి విశ్లేషణ కలిగినటు వంటి ఉపాధ్యడితో ఎంతో ప్రాధాన్యత కలిగిన శిక్షణా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఫర్చున్ స్టనో అకాడెమీ లో గత సంవత్సరం 11 నుండి 15 మంది వరకు నావి , ఆర్ఆర్ బి , హైకోర్టు వంటి గొప్ప గొప్ప స్థాయిలో ఉద్యోగం సంపాదించారు. ప్రస్తుతం మళ్ళీ సెంట్రల్ నుండి రాబోతున్న 5వేల ఉద్యోగాలకి మరియు ప్రతి సంవత్సరానికి ఒక్కసారి జరగబోయే ఎస్ఎస్సి ఎగ్జామ్కి ఇద్ది ఒక్క మంచి అవకాశం అలాగే స్టేట్ నుండి కూడా జూలైలో రాబోయే నోటిఫికేషన్కి ఇది ఒక్క గొప్ప అవకాశం కావున. ఈ అవకాశం ఉపయోగించుకోగలరు. ఫర్చున్ స్టెనో అకాడెమీ దిల్సూక్నగర్ లోని పిల్లర్ నెంబర్ 1535 దగ్గర ఉందని సంప్రదించాలని రమేష్ కోరారు.

# మోడీ పాలనలో దేశం మరింత అభివృద్ధి

### భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్



**భూదాన్ పోచంపల్లి: (ప్రజా కలం)** దేశంలో సుస్థిర పాలన కొనసాగాలంటే మళ్ళీ భాజపా అధికారంలోకి రావాలని భాజపా భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ అన్నారు. పట్టణ కేంద్రంలో ఆ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం ఆదివారం జరిగింది. మోడీ పాలనలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందన్నారు. కార్యకర్తలు నాయకులు భాజపా గెలుపు కోసం కృషి చేయాలన్నారు. భువనగిరి జిల్లాపై మొదటిసారిగా భాజపా జెండా ఎగరడం ఖాయమన్నారు. మండల పరిధిలోని శివారెడ్డి గూడెం గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు భాజపాలో చేరారు. కార్యక్రమంలో పడమటి జగన్ మోహన్ రెడ్డి, ఏన్నం శివకుమార్, చిక్క కృష్ణ, నోముల గణేష్, గుండ్ల రాజు పాల్గొన్నారు.

# గడ్డం రంజిత్ రెడ్డికి మద్దతుగా ప్రచారంలో పాల్గొన్న మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి





**మహేశ్వరం, (ప్రజా కలం )** మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ లోని 31వ డివిజన్ లక్ష్మి నగర్ లో లోక్ సభ ఎన్నికల్లో భాగంగా చేవెళ్ళ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డా. గడ్డం రంజిత్ రెడ్డి కి మద్దతుగా కాలనీ వాసులతో ఏర్పాటు చేసిన సమావేశంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి, మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్ రెడ్డి, కార్పోరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బోయపల్లి గోవర్ధన్ రెడ్డి, చంద్ర పాల్ రెడ్డి, లక్ష్మారెడ్డి, రాకేష్, భాస్కర్ రెడ్డి, గిరి ముదిరాజ్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and owned by **Kalakonda Ramakrishna**, Printed at M/s. Swetha Offset Printers, H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State and Published from H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State, Editor: **Kalakonda Ramakrishna**, RNI. Regn.No. TELTEL/2010/33275, Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com